


# విజయభాను

విశాఖపట్నం, గురువారం 05-10-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 23 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# పసుపు బోర్డుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..





దిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం ఈ వర్సిటీని రూ.889.07కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రులు

## సిలిండర్‌పై రాయితీ 300లకు పెంపు

అనురాగ్ ఠాకూర్, కిషన్ రెడ్డి సహా పలువురు మీడియాకు వెల్లడించారు. ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్ పై ఇచ్చే రాయితీని రూ.300లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రిబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తరువాయి 2లో..

# చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో విచారణ వాయిదా పడింది. ఇరువైపుల వాదనలు విన్న ఏసీబీ కోర్టు విచారణను గురువారానికి (అక్టోబర్ 5కు) వాయిదా వేసింది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదనలు వినిపించారు. చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దని, కస్టడీకి అనుమతించాలంటూ ప్రభుత్వం తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకు పరారయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వాళ్లిద్దరూ ఐటీ దర్యాప్తులో ఉన్నవాళ్లేనా? అని ఏఏజీని కోర్టు ప్రశ్నించింది. స్కిల్ కేసులో చంద్రబాబుతో ఆర్థిక లావాదేవీలు జరపటంతోనే వాళ్లిద్దరూ విదేశాలకు వెళ్లారని పొన్నవోలు తెలిపారు. వాంగ్మూలం ఇచ్చిన పీవీ రమేష్ మాట మార్చారని.. మీడియాలో వేరే విధంగా చెబుతున్నారన్నారు. అయితే, పెండ్యాల శ్రీనివాస్, వాసుదేవ్ విదేశాలకెళ్తే చంద్రబాబుకు ఏంటీ సంబంధం?అని సుప్రీంకోర్టు న్యాయవాది దూబే వాదనలు వినిపించారు. వారు విదేశాలకెళ్తే చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దనడం సబబేనా?అని అడిగారు. అంతకుముందు ఇవాళ తరువాయి 2లో..

# విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్, తయారీ పరిశ్రమల ఏర్పాటు

- సీఎం జగన్‌ను కలిసిన సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా
- కంపెనీల ప్రతినిధులను స్వాగతించిన సీఎం జగన్



అమరావతి (విజయభాను న్యూస్) : పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలమని, అందుకు ప్రభుత్వం నుంచి కూడా కంపెనీల ప్రతినిధులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం యూఎస్‌కు చెందిన సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా, ఇతర ప్రతినిధులు, ఇండస్ట్రియల్ మంత్రి అమర్నాథ్, తదితరులు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఏపీఐఐసీ సెజ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరికరాలను తరువాయి 2లో..







# దేశ సంస్కృతి సంప్రదాయాలలో మహిళల పాత్ర కీలకం

- మంత్రి రోజా పట్ల బండారు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి
- మహిళల పట్ల జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం దారుణం
- మహిళ పట్ల తప్పుగా మాట్లాడితే కఠిన శిక్షలు విధించాలి
- అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు పేడాడ రమణి కుమారి డిమాండ్
- నగర వైకాపా మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలలో మహిళల పాత్ర కీలకమని బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు, వైకాపా సీనియర్ నాయకురాలు పేడాడ రమణి కుమారి పేర్కొన్నారు. మాజీ మంత్రి, తెలుగుదేశం నేత బండారు సత్యనారాయణ మూర్తి వైకాపా మంత్రి రోజా తోపాటు మహిళల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బండారు కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మంత్రి హోదాలో విధులు నిర్వర్తిస్తూ, మహిళా అభ్యుదయానికి పాటుపడుతున్న ఆర్కే రోజా తోపాటు మహిళల పట్ల టీడీపీ నేత బండారు సత్యనారాయ ణమూర్తి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా జుగుప్సాకరంగా ఉన్నాయని ఆమె అన్నారు. సినిమా పరిశ్రమ నుండి ఎంతోమంది మహానుభావులు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. వారి కోవలోనే టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించారన్నారు. మంత్రి రోజా సినీ పరిశ్రమ నుండి వచ్చినప్పటికీ స్వయంకృషితో ఎటువంటి మచ్చ లేకుండా నెంబర్ వన్ తారగా ఎదిగారని ఆమె అన్నారు. ఏ తప్పు చేయని మహిళలపై నిందలు వేయడం దురదృష్ట కరమని ఆమె అన్నారు. బండారు చేసిన వ్యాఖ్యలు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని, మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటువంటి వారిపై చట్టాలు కఠినమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో మహిళల గురించి తప్పుగా మాట్లాడే వారికి గుణపాఠంగా శిక్షలు విధించాలని, రాజకీయలను నుండి బహిష్కరించాలని రమణి కుమారి కోరారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రోజా రాణి, పల్లా చిన్నతల్లి, విశాఖ జిల్లా జాయింట్ సెక్రెటరీ మాసిన లక్ష్మి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాధా, నగరాల కార్పొరేషన్ చైర్మన్ సుజాత, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రాజేశ్వరి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు యువశ్రీ, అనురాధ, సలాది భాను, లక్ష్మి, పప్పల సునీత, పలివెల ఈశ్వరి మరియు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు



తిరుపతి: తిరుమల అలిపిరి మెట్లమార్గంలో భక్తులు విశ్రాంతి తీసుకునే రెండు రాతి మండపాల్లో ఒకటి శిథిలావస్థకు చేరుకుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఏ.వీ. ధర్మారెడ్డి తెలిపారు. కుడి వైపు ఉన్న రాతి మండపం రిపేరు చేయడానికి కూడా వీలు లేకుండా శిథిలావస్థకు చేరుకుందని వెల్లడించారు. రాతి మండపం రాళ్ళు పునర్నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. ఇదే కాకుండా శిథిలావస్థకు చేరిన తిరుమలలోని పార్వేట మండపాన్ని కూల్చి తరువాయి 2లో..

## భూకుంభకోణం కేసులో లాలూకు బెయిల్



న్యూఢిల్లీ : భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసుకు సంబంధించి ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌లకు కూడా బెయిల్ జారీ చేసింది. ప్రత్యేక సిబిఐ జడ్జి గీతాంజలి గోయల్ బుధవారం బెయిల్ మంజూరు తరువాయి 2లో..

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ !



స్టాకహోమ్ : అణువులు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల ప్రపంచాన్ని అన్వేషించేందుకు మానవాళికి కొత్త సాధనాలను అందజేసిన ప్రయోగాలను గుర్తిస్తూ భౌతిక శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ పురస్కారం లభించింది. భౌతిక శాస్త్రవేత్తలైన పియర్రె అగొస్తిని, ఫెరెన్క్ క్రాయిస్జ్, అన్నె హుయిలర్‌లకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. కాంతి తరంగాల ఆటో సెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు వీరికి ఈ పురస్కారం దక్కింది. ఆటో సెకండ్ అనేది చాలా స్వల్పమైనది, ఒక సెకనులో ఈ ఆటో సెకండ్లు చాలా వుంటాయి, విశ్వం ఆవిర్భవించినప్పటి నుండి ఇలాంటి సెకండ్లు చాలా వుంటాయి. అణువుల్లో,



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 198 మందికి వైద్య పరీక్షలు



పరవాడ:-పరవాడ మండలం వెన్నెల పాలెం సచివాలయ పరిధిలో ఎంపీపీ స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారుగా 198 మంది రోగులకు పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేద ప్రజలకు ఒక గొప్ప వరమునీ కొనియాడారు.. ఈ కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం కన్వీనర్ జిల్లా మెడికల్ అదనపదికారి లూసా, తహసిల్దార్ కనకారావు, ఎంపీడీవో హేమ సుందర్ , మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, స్థానిక సర్పంచ్ వెన్నెల అప్పారావు, మెడికల్ అధికారులు రంజిత్, కనక వెంకట అప్పారావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, గైనిక్ డాక్టర్, జనరల్ డాక్టర్, వార్డు మెంబర్లు, స్థానిక వైసిపి నాయకులు పైల సత్యనారాయణ (బొబ్బిలి ), వెన్నెల సింహాద్రి, మెడికల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ గృహసారథులు పేషెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జగనన్నే మా భవిష్యత్తు సంక్షేమ యాత్రను విజయవంతం చేయండి

పరవాడ :- జగనన్నే మా భవిష్యత్తు సంక్షేమ యాత్ర... మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంను పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ గురువారం మధ్యాహ్నం 3గంటలకు పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయితీ నుంచి ప్రారంభించనున్నారు అని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు పేర్కొన్నారు ....పెందుర్తి నియోజకవర్గం లో ఉన్న మూడు మండలాలు, అర్బన్ లో ఉన్న వార్డులను పర్యటించి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ, అర్హులై ఉండి పథకాలు అందలేని వారికి సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

2024లో జగన్ మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి గా కావాలని ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు వెళ్లి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ జగనన్నే మా భవిష్యత్తు సంక్షేమ యాత్ర లో పరవాడ మండల ఎంపీపీ ,జడ్పీటీసీ ,వైస్ ఎంపీపీ లు వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, మండలజేసీఏస్ మరియు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నామినేటెడ్ మరియు పార్టీ పదవులలో వున్న నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..

# పరిశ్రమల స్థాపనతో ప్రజలకు ఉపాధి

- కృష్ణాపురం లో రూ.4.46 కోట్లతో సెకండరీ మిల్లెట్ల ప్రాసెసింగ్ యూనిట్.
- రూ.52 కోట్లతో మద్ది లో ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ - జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున.
- వర్చువల్ గా భూమి పూజ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి




విశాఖపట్నం, : పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం ఉదయం భీమిలి నియోజకవర్గం లో నిర్మించనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ముఖ్యమంత్రి శంఖుస్తాపన కార్యక్రమానికి మాజీ మంత్రి , భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలిసి పాల్గొన్నారు. బుధవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో మొత్తం రూ. 2958.69 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరియు 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం మరియు భూమి పూజ చేసారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాకు సంబంధించి పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో రూ.4.46 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటుకు, రూ.52 కోట్లతో మద్ది గ్రామంలో ఓరిల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు వర్చువల్ గా భూమి పూజ గావించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. పద్మనాభం మండలం, కృష్ణాపురం లో రూ.4.46 కోట్లతో సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.52 కోట్లతో మద్ది లో ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి భూమి పూజ చేశారని అన్నారు. ఈ పరిశ్రమల వలన స్థానిక ప్రజలకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వలన చుట్టు పక్కల రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటు వలన సుమారు 400 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నాలుగు రూరల్ మండలాలలో మూడు భీమిలి నియోజకవర్గంలో ఉన్నాయని అన్నారు. ఇక్కడ 90 శాతం రైతులు ఉన్నారని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసే మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ , ఓరిల్ ఫుడ్స్ పరిశ్రమ ఏర్పాటు వలన స్థానికులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా గోరంట్లలో 25 కోట్లతో ఎక్స్పెజ్ పార్క్, కనబాం లో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ కూడా రానుందని తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులకు ఎంతగానో సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మనాభ మండలం, ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు మొత్తంశెట్టి శ్రీనివాసరావు, ఓరిల్ ఫుడ్స్ సిఈఓ దాసరి అవినాష్ , భీమిలి ఆర్ డి ఓ భాస్కర్ రెడ్డి, పద్మనాభం ఎంపీడీవో విజయ్ కుమార్ , ఎంపీపీ రాంబాబు, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్, హార్టికల్చర్ అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి రోజా బహిరంగ వేదిక పై చర్చకు రావాలి

- ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించింది తెలుగుదేశం
- ఇతర మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలపై బండారు ఎటువంటి వ్యాఖ్య చేయలేదు
- అసెంబ్లీలో వంగలపూడి అనితను ఏడిపించిన సంగతి మర్చిపోయారా?
- తను బ్లూ ఫిలిం లో నటించలేదని మంత్రి రోజా ఎందుకు చెప్పలేకపోతున్నారు?

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖపట్నం : రాష్ట్రంలో మహిళా మంత్రులైన తానేటి వనిత, విడదల రజని, మహిళా ఎమ్మెల్యేలతో మహిళలు ఎవరినీ ఉద్దేశించి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడలేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. కేవలం రోజా చేసిన అనుచిత వ్యాఖ్యల కారణంగానే ఆమెను ఉద్దేశించి మాత్రమే ఆయన మాట్లాడారన్నారు. కానీ మంత్రి రోజా మాత్రం .. బండారు వ్యాఖ్యలను మొత్తం మహిళా సమాజానికి ఆపాదించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. గతంలో ఆమె ఎలాంటి వ్యాఖ్యలు చేశారో రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఆమె ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సాక్షాత్తు శాసనసభలో అనుచితంగా ప్రవర్తించ లేదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా సాటి మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా వంగలపూడి అనిత వ్యక్తిగత జీవితానికి సంబంధించి తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. ఆ తర్వాత శాసనసభలోనే వంగలపూడి అనిత కన్నీటి పర్యంతం అవడం ప్రపంచం మొత్తం చూసారన్నారు. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలన్నారు. కానీ తనకో న్యాయం ఎదుటివారికో న్యాయం అన్నట్టుగా రోజా మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుతో పాటు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను రోజా అనేకసార్లు అవమానపరుస్తూ మాట్లాడిన సంగతి మర్చిపోయారా? అంటూ ప్రశ్నించారు.

మంత్రి రోజా బహిరంగ చర్చ వేదిక తేదీ ప్రకటించాలి

బండారు తన పై అవమానకరంగా మాట్లాడారని చెబుతున్న రోజాకు నిజంగా నిజాయితీ ఉంటే బహిరంగ వేదిక పై చర్చకు రావాలన్నారు. తెలుగు శక్తి ఆధ్వర్యంలోనే విశాఖలో బహిరంగ చర్చా వేదిక ఏర్పాటు చేస్తానని.. ఆ చర్చ వేదికలో పాల్గొనేందుకు బండారు సత్యనారాయణమూర్తి ని కూడా ఆహ్వానిస్తానన్నారు. మంత్రి రోజా చెప్పిన తేదీకే బహిరంగ చర్చ వేదిక నిర్వహిస్తామని రామ్ తెలిపారు. ఎంత సేపూ తనను అవమానించారు.. అవమానించారు అంటూ చెపుతున్న రోజా.. బండారు ఆరోపణలు అవాస్తవమని ఎందుకు చెప్పడం లేదన్నారు. తాను బ్లూ ఫిలిం లో నటించలేదని ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు.

## విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్, తయారీ పరిశ్రమల ఏర్పాటు

ఉత్పత్తి చేసే పరిశ్రమను ఏర్పాటుకు గురించి సబ్స్ట్రేట్ ప్రతినిధులు, సీఎం జగన్‌తో చర్చలు జరిపారు. ప్రభుత్వం నుంచి వారికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్న సీఎం జగన్ తెలిపారు. సీఎంతో జరిగిన సమావేశం అనంతరం సబ్స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో, ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశం చాలా స్ఫూర్తిదాయకంగా ఉందని, విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్, ఏఐ ఆధారిత తయారీ పరిశ్రమలకు సంబంధించి తమ ప్రతిపాదనలకు, ఆలోచనలకు పూర్తి సహకారం ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. అంతేకాదు ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి, విశాఖలో ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి స్థానిక యువతలో ప్రతిభను పెంపొందించేదించుకు అవసరమైన అన్ని చర్యలపై కూడా ఈ సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సబ్స్ట్రేట్ క్యాపిటల్ పార్ట్‌నర్ సిడ్నీ న్యూటన్, సబ్స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డెరెక్టర్ మన్‌దీప్ ఖైరా, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు

పునర్నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన రాతి మండపాలపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఈవో ధర్మారెడ్డి మండిపడ్డారు. 16వ శతాబ్దంలో సాళువ నరసింహరాయులు నిర్మాణం చేసిన.. రాతి మండపాలను యథావిధిగా రూ.1.36 లక్షలు వెచ్చించి 20 పిల్లర్లతో పునర్ నిర్మాణం చేస్తున్నామని స్పష్టం చేశారు. దీనిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నడక మార్గంలో చిరుతలు సంచారం తగ్గిన నేపథ్యంలో ఆంక్షలు సడలించామని ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఘాట్ రోడ్ లో ద్విచక్ర వాహనాలు రాత్రి పది గంటల వరకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. కంచె నిర్మాణంపై వైల్డ్ లైఫ్ అధికారులు రిపోర్ట్ ఇంకా ఇవ్వలేదని అన్నారు. అటవి జంతువుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచామని, సి.సి కెమెరాలుతో పాటు ట్రాప్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు.

## చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఉదయం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు వైపు ఎలాంటి తప్పిదాలు లేవని దుబే వాదించారు. “అప్పటి ఆర్థికశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్లి అధ్యయనం చేశారు. ఆమె అధ్యయనం చేశాక సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం తెలపలేదు. ఎలాంటి అభ్యంతరం లేకుండా ప్రాజెక్టు ఆమోదం పొందిందన్న ఆధారాలు ఉన్నాయి. కాస్ట్ ఎవాల్యుయేషన్ కమిటీ స్కిల్ ప్రాజెక్టు ఎక్విప్‌మెంట్ ధరను నిర్ధారించింది. ఆ కమిటీలో చంద్రబాబు లేరు. కమిటీలో ఉన్న భాస్కరరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. సుప్రీంకోర్టు నవంబర్ 16 వరకు ఆయన బెయిల్‌ను పొడిగించింది. చంద్రబాబుకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేసి ఆ తర్వాత విచారణ చేపట్టారు. రెండు రోజులు కస్టడీలోనూ విచారించారు. ఇప్పుడు మళ్లీ కస్టడీ కావాలంటున్నారు.. ఆ అవసరం ఏముంది? కేబినెట్ ఆమోదం పొందాకే సీమెన్స్ ప్రాజెక్టు అమల్లోకి వచ్చింది. కేబినెట్ నిర్ణయం తీసుకుంటే చంద్రబాబుపై కేసు ఎలా పెడతారు?” అని ప్రమోద్‌కుమార్ దూబే వాదించారు. అనంతరం కేసు విచారణ మధ్యాహ్నానికి వాయిదా పడింది. భోజన విరామం అనంతరం ప్రభుత్వం తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు కొనసాగించారు. “స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చంద్రబాబు చుట్టూనే తిరిగింది. ముద్దాయిలందరికీ ఏదో ఒక స్థాయిలో ఈ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత లబ్ధి చేకూరింది. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ హెచ్చరికల నేపథ్యంలో కంటితుడుపు విచారణకు ఆదేశించింది. ఆ విచారణ తరువాత బుట్ట దాఖలు చేశారు. సామాజిక, ఆర్థిక నేరాల్లో బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. స్కిల్ కేసులో అన్నీ చంద్రబాబు సూచనల మేరకే జరిగాయి” అని ఏఏజీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ఏసీబీ కోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ !

పరమాణువుల్లో ఏం జరుగుతుందో దృశ్యాలను చిత్రీకరించేందుకు కాంతి తరంగాలకు సంబంధించిన ఈ స్వల్ప పల్స్‌లను ఉపయోగిస్తారు. అనేక దశాబ్దాల పాటు వీరి పరిశోధన సాగింది. ఒక పదార్థంలో ఎలక్ట్రాన్లు ఎలా వ్యవహరిస్తాయో అర్థం చేసుకోవడానికి ఈ కొత్త సాంకేతికత చాలా కీలకమైనది.

## పసుపు బోర్డుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..

జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఉజ్వల పథకం కింద పేదలకు సరఫరా చేసే వంట గ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం కేంద్రం రూ.200ల చొప్పున రాయితీ ఇస్తుండగా.. తాజాగా దాన్ని ?300లకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ మార్కెట్ ధర రూ.903 ఉండగా.. ఉజ్వల లబ్దిదారులు రూ.703 చొప్పున చెల్లిస్తున్నారు. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఇకపై ఆ లబ్దిదారులంతా సిలిండర్‌కు రూ.603 చొప్పున చెల్లిస్తే చాలు.

## భూకుంభకోణం కేసులో లాలూకు బెయిల్

చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

2004-2009 మధ్య లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారంటూ లాలూతో పాటు మరో 15 మందిపై గతేడాది మేలో సిబిఐ కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఈ ఏడాది జులై 3న సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రైల్వేలోని వివిధ జోన్‌లలో గ్రూప్ డి పోస్టుల్లో పలువురిని నియమించినట్లు పేర్కొంది. ఈ ఏడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీ చేసింది.

## అక్టోబర్ 5 న విశాఖ ఉక్కు రక్షణకై చలో స్టీల్ ప్లాంట్

భీమునిపట్నం : విశాఖ ఉక్కు రక్షణకై చలో స్టీల్ ప్లాంట్ అక్టోబర్ ఐదు సాయంత్రం నాలుగు గంటలకు స్టీల్ ప్లాంట్ కూర్మన్నపాలెం దగ్గర జరిగిన సభ కు తరలి రావాలని సిపిఎం భీమిలి జోన్ లో ఆటో ప్రచారం ఉదయం 6 గంటలకు మార్కెట్ ఎనిమిది గంటలకు అంబేద్కర్ కూడల వద్ద ప్రచారం నిర్వహించారు ఈ ప్రచార జాతాన్ని ఉద్దేశించి సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం అశేష త్యాగాలతో సాధించుకున్న మణిహారం విశాఖ స్టీల్ ప్లాంట్ లక్షమందికి ఉపాధి కల్పిస్తుంది మరో 25 వేల ఉద్యోగాలు అవకాశం ఉంది విశాఖ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది మూడు లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉంది ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం 4980 కోట్లు పెట్టుబడి పెడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు 54 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చింది ఈ బంగారు బాతును కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు అమ్మకానికి పెట్టింది ఈ ప్రజా ద్రోహి నిర్ణయాన్ని వ్యతిరేకంగా ఉక్కు సంకల్పంతో స్టీల్ ప్లాంట్ కార్మికులు కార్మిక సంఘాలు 950 రోజులు పైగా పోరాడుతున్నారు ప్రజలు అండగా ఉన్నారు కాపాడవలసిన అధికార వైసిపి ప్రతిపక్షం తెలుగుదేశం అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న జనసేన పార్టీలు మోడీ ముందు గొంతు ఇప్పటిలేదు ద్రోహం చేస్తున్న బిజెపిని వదిలేసి అధికార యావతో తమలో తాము కలహించుకుంటున్నాయి మోడీ ప్రభుత్వానికి కావలసింది.

ఇదే దీంతో స్టీల్ ప్లాంట్ నష్టాల్లోకి నెట్టి అమ్మేయాలని కుట్రలో ఉంది దీన్ని సి పి ఎం అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఇందులో భాగంగానే రేపు జరిగే బహిరంగ సభకు సి పి యం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి హాజరవుతున్నారని సభని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు

# ఏయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌కి అదనపు బాధ్యతలు

**- అభినందించిన ఏయూ అధికారులు, ఆచార్యులు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్,నేషనల్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆచార్య స్టీఫెన్‌ను ఏయూ పాలక మండలి సభ్యులు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఆచార్యులు అభినందించారు.

ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ప్రస్తుతం ఏయూలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ నేషనల్ చైర్ ప్రొఫెసర్‌గా, ఏయూ ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్ డీన్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన 21 సంవత్సరాల సుదీర్ఘ బోధన అనుభవనాన్ని కలిగి ఉన్నారు. పది సంవత్సరాలుగా పరిపాలనా సంబంధమైన పదవులను నిర్వహించారు. ఏయూ పాలక మండలి సభ్యునిగా గతంలో పనిచేసారు. నగరంలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా 9 సంతవ్సరాలకుపైగా సేవలు అందించారు. ఏయూలో గత 10 నెలల కాలంగా డీన్‌గా సేవలు అందిస్తుందన్నారు. ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ కంప్యూటర్ సైన్స్-సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో పిహెచ్.డి పూర్తిచేసారు. ఆయనకు 32 పేటెంట్‌లు, కాపీరైట్‌లు కలిగి, 9 జాతీయ, అంతర్జాతీయ గ్రాంట్స్‌ను సాధించారు. ఇప్పటి వరకు పలు జాతీయ, అతర్జాతీయ పబ్లిషర్స్‌తో11 పుస్తకాలను రచించారు. ఐఎస్‌బిఎన్ నంబరు కలిగిన నాలుగు ఎడిటెడ్ వాల్యుమ్స్‌ని, 60 కిపైగా పరిశోధనపత్రాలను ప్రచురించారు. ఇప్పటి వరకు ఆయన పర్యవేక్షణలో 8 మంది పిహెచ్‌డిలు పూర్తిచేసి డాక్టరేట్‌లు అందుకున్నారు. ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ హార్వర్డ్, ఎంఐటి, న్యూయార్క్ వర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, యూనివర్సిటీ ఆఫ్ కనిక్టిక్ట్, స్టాన్‌ఫర్డ్, మూనిల్ యూనివర్సిటీ, లండన్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీలను సందర్శించి పలు అంశాలపై ప్రసంగించారు. ఇప్పటి వరకు 12 జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను స్టీఫెన్ అందుకున్నారు. ఆచార్యునిగా, పరిశోధనకునిగా, పరిపాలనా దక్షునిగా, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

# నేటి నుంచి విశాఖలో వరల్డ్ స్పేస్ వీక్ కార్యక్రమాలు ప్రారంభం

- రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా 8వ తేదీ వరకు నిర్వహణ
- షార్, శ్రీహరికోట కేంద్రం ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- ఉత్తరాంధ్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగం




విశాఖపట్నం(విజయభాను న్యూస్): సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్), భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం( ఇస్రో) ల ఆధ్వర్యంలో విశాఖలోని రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు -2023 ని పురస్కరించుకొని నాలుగు రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు, షార్ శాస్త్రవేత్త, విశాఖ రీజియన్ కార్యక్రమ నిర్వహణ సబ్ కమిటీ చైర్మన్ జి అప్పన్న లు కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 4 నుండి 10 వ తేదీ వరకు అంతరిక్ష వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 2023 సంవత్సరానికి స్పేస్ అండ్ ఎంటర్ ప్యునర్షిప్ అంశంపై కార్యక్రమాలను నిర్వహించాలని వరల్డ్ స్పేస్ వీక్ అసోసియేషన్ నిర్ణయించింది. స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా గా పిలిచే షార్, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ( ఇస్రో) ఎంతో దార్శినికంగా పని చేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన, చైతన్యం పెంపొందించే దిశగా నాలుగు రోజులు కార్యక్రమాలను విశాఖ వేదికగా నిర్వహిస్తున్నామని తెలిపారు. చంద్రయన్-3, ఆదిత్య-1.1 విజయాలు భారతీయ విద్యార్థులు,ప్రజలు, ఎంటర్ ప్యునర్స్ లో నూతన ఆసక్తిని కలిగిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఎక్సిబిషన్, వివిధ పోటీలు, ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యేక ప్రసంగాలు, సీనియర్ ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యేక వీడియో ప్రసంగాలు-ఇంటరాక్షన్ కార్యక్రమాలు దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమ సమగ్ర వివరాలు......

గురువారం ఉదయం 7 గంటలకు ప్రజల్లో అంతరిక్షం పై అవగాహన కలిగిస్తూ RK beach నుంచి స్పేస్ వాక్ నిర్వహిస్తారు.5 వ తేదీ ఉదయం 10 గంటలకి స్పేస్ వీక్ 2023 వేడుకలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్, ఎస్.డి.ఎస్.సీ -షేర్, ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ జీ రమేష్ బాబు ప్రారంభిస్తారు. అదే రోజు యూ జీ, పీజీ విద్యార్థులకు ఫోటోగ్రఫీ,క్విజ్ పోటీలు జరుగుతాయి.6 వ తేదీన 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, ఇంజినీరింగ్ విద్యార్థులకు సింపోసియం జరుగుతాయి.7 వ తేదీ న 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం, 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు పోస్టర్ ప్రసెంటేషన్, యూజీ, పీజీ విద్యార్థులకు క్విజ్ ఫైనల్ రౌండ్ పోటీలు నిర్వహిస్తారు.ఈ నెల 8 న నిర్వహించే ముగింపు వేడుకలకు డిఆర్డిఓ నావల్ సైన్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్.వై. శ్రీనివాస రావు, జె.ఎన్.టీ.యూ విజయనగరం వీసీ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య షార్ చీఫ్ జనరల్ మేనేజర్ పీ. వెంకట రెడ్డి అతిథులు గా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తారు.

ఈ నెల 5 నుంచి 7 వ తేది వరకు రఘు కళాశాలలో నిర్వహించే స్పేస్ ఎక్సిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులకు అంతరిక్షం పై ఆసక్తిని పెంచే దిశ గా నిలుస్తుందన్నారు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎక్సిబిషన్ ను తిలకించడానికి విద్యార్థులను, ప్రజలను అనుమతిస్తారు.

ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానం, పరిశోధనల పై ఆసక్తినీ పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విలేఖరుల సమావేశంలో రఘు విద్యా సంస్థల సిబ్బంది, షార్ , ఇస్రో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# మెట్రో నగరాలకు అదనపు విమాన సర్వీసులు

- రూ.23.75 కోట్ల లాభాల్లో విశాఖ విమానాశ్రయం
- దుబాయ్, వారణాసి బ్యాంకాక్‌లకు సర్వీసులు
- ప్రయాణీకులకు మరిన్ని సదుపాయాలు - నవంబర్15 నుంచి నైట్ ల్యాడింగ్ క్లోజ్
- విశాఖ విమానాశ్రయం సలహా మండలి సమావేశంలో సూచనలు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): విశాఖ నుంచి పలు మెట్రో నగరాలకు అదనపు సర్వీసులు నడపాలని విశాఖ విమానశ్రయం సలహా మండలి సభ్యులు సూచించారు. ఈ మేరకు బుధవారం సలహ మండలి చైర్మన్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సలహా మండలి సమావేశం నిర్వహించారు.తొలుత విమానాశ్రయం డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి ఇప్పటివరకూ సాధించిన ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.ప్రస్తుతం విశాఖ నుంచి ప్రతి రోజు పలు నగరాలకు 27 నుంచి 30 సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు.అయితే అత్యధికంగా అక్యూపెన్సీ సాధించిన నగరాల్లో హైదరాబాద్ 89శాతం, ఢిల్లీ 93.94శాతం, బెంగళూరు 87.65శాతం, ముంబాయి 86.66శాతం, చెన్నై 80.47శాతం, సింగపూర్ 84.44శాతంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దీంతో ఎంవీవీ మాట్లాడుతూ రద్దీగా ఉన్న ఐదు మెట్రో నగరాలకు అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. ఇందుకు సభ్యులు కూడా ప్రతిపాదించారు. తక్షణమే తీర్మానం చేసి పంపాలని నిర్ణయించారు. వీటితో పాటు దుబాయ్, వారణిసి, మలేషియాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకు అవసరమైన లేఖలు రాసి పంపాలని అధికారులకు సూచించారు.90శాతం ఆక్యూపెన్సీ కలిగిన నగరాలకు అదనపు సర్వీసులు నడపడం మంచిదని, సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రయాణీకుల కోసం తక్షణమే సులభతరమైన రవాణా అందుబాటులోకి తీసుకురావాలని ఎంవీవీ అధికారులకు సూచించారు. తక్షణమే పోలీస్ విభాగం ద్వారా ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడపాలని కోరారు. ఇందుకు డీసీపీ ఆనందరెడ్డి బదులిస్తూ పది రోజుల్లో ప్రీపెయిడ్ ట్యాక్సీలు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. అయితే ప్రధాన రహదారి నుంచి సర్వీసు రోడ్డు అవసరం ఉందని ఆనందరెడ్డి తెలిపారు. దీంతో ఆర్‌డీవో హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ స్థల సేకరణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా ఈ పని పూర్తి చేయాలని ఎంవీవీ సూచించారు. వీటితో పాటు ఎయిర్‌పోర్టు టెర్మనల్ బిల్డింగ్ విస్తరణ, కార్గో రవాణాకు సంబంధించి మరింత మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలని ఎంవీవీ ఆదేశించారు. అదనంగా స్లాట్లు పెంచాలని, ప్రస్తుతం 61 ర్యాంక్‌లో ఉన్న రానున్న మూడు నెలల తర్వాత 40ర్యాంక్‌కు తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సభ్యులు సూచించారు. ప్రస్తుతం స్లాట్లు అందుబాటులో ఉన్నప్పటికీ తగిన సమయాల్లో విమానసర్వీసులు లేకపోవడం వల్ల వినియోగించుకోలేకపోతున్నట్లు సభ్యులు అభిప్రాయపడ్డారు. త్వరలో ఆరు సెల్ఫ్ బ్యాగేజ్ పాయింట్లు, ఏర్పాటు చేయడంతో పాటు, ఇన్‌లైన్ బ్యాగేజ్ పాయింట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు డైరెక్టర్ రాజారెడ్డి వివరించారు. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయం రూ.23.75కోట్ల లాబాల్లో ఉన్నట్లు చెప్పారు.నవంబర్ 15 నుంచి మార్చి 31 వరకూ రాత్రిపూట 9 నుంచి తెల్లవారుజామున 8 వరకూ నైట్ ల్యాడింగ్ క్లోజ్ చేస్తున్నట్లు ఆయా సమయాల్లో నాలుగు లేయర్ల రన్‌వే పనులు చేపడతామని నేవీ అధికారులు వివరించారు. అయితే ఇందుకు సంబంధించి టెండర్లు కూడా ఖరారు చేశామని తెలిపారు. దీనికి సభ్యులంతా సమయాలను మార్పు చేయాలని కోరారు.అలా కాకుండా రాత్రి 11 నుంచి ఉదయం 7వరకూ మాత్రమే నైట్ ల్యాడింగ్ క్లోజ్ చేయాలని, ఇందు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయాలని చైర్మన్ ఎంవీవీ సభ్యులు నిర్ణయించారు. అలాకాకుండా రాత్రి పూట ముందుగా విమానాశ్రయం మూసివేస్తే ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కోంటారన్నారు. వీటితో పాటు పలు అభివృద్ధి పనులకు సంబంధించి సలహా మండలి అవసరమైన సూచనలు చేసింది. పరిపాలన రాజధాని కాబోతున్న విశాఖకు అదనంగా మరో 50 ఎయిర్‌క్రాఫ్ట్ లు తాకిడి పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. అంతేకాకుండా విమానాశ్రయానికి వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరో నెల రోజుల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆయా అంశాలను సమీక్షించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, కరణం రెడ్డి నర్సింగరావు, సభ్యులు ఎంవీవీ, డైరెక్టర్ రాజారెడ్డిలను ఘనంగా సత్కరించి సింహద్రినాధుడి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సమావేశంలో ఆర్‌డీవో హుస్సేన్ సాహెబ్, డీసీపీ ఆనందరెడ్డి, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, సిఐఎస్ఎఫ్ కమాండింటెంట్ కిరిటీ, సలహా మండలి ప్రత్యేక ఆహ్వానితులు ఓ నరేష్‌కుమార్, కె.విజయ్‌మోహన్, కె. కుమార్ రాజా, డిఎస్ వర్మ, పల్లా దుర్గా రావు తో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు, సభ్యులు పాల్గొన్నారు.




# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న మజ్జి శ్రీనివాసరావు కు అభినందనలు

- జడ్పీ చైర్మన్ గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేసిన సిస్టర్ శిష్ట కరణ కార్పొరేషన్ చైర్మన్ అనూష పట్నాయక్



విజయనగరం (విజయభాను న్యూస్) : విజయనగరం జిల్లా పరిషత్ చ్కెర్మన్ మజ్జి శ్రీనివాసరావుని జిల్లా పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎ.పి.శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ కంఠిమహంతి అనూష పట్నాయక్ . జిల్లా పరిషత్ చ్కెర్మన్ గా రెండు సంవత్సరాలు బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేసి జిల్లా లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అనన్య సామాన్యమైన అభివృద్ధిని సాధిస్తూ విజయనగరం జిల్లాను అభివృద్ధి పథంలో కి ముందుకు నడిపిస్తున్న మజ్జి శ్రీనివాసరావు ను కంఠిమహంతి అనూష పట్నాయక్ అభినందించారు. ఎ.పి శిష్ట కరణ కార్పొరేషన్ ఛైర్ ఫర్సన్ తో పాటు కార్పోరేషన్ డైరెక్టర్ కె. చంద్రమౌళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జయితి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అసోషియేట్ ప్రెసిడెంట్ డొంకాడ అనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వూటపల్లి గోవింద, ఇంటర్నేషనల్ నాయకులు దుగ్గివలస శ్రీనివాసరావు, ఎ.పి.శిష్ట కరణ సంఘం యువత అధ్యక్షులు వప్పంగి నాగేంద్ర, పోతుమహంతి నారాయణ, కంఠిమహంతి చంద్ర మోహన్, మహిళా ఉపాధ్యక్షురాలు శివ్వాం జ్యోతి తదితరులు ఉన్నారు.

# పాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు

భీమునిపట్నం : విజయబాను న్యూస్ స్థానిక మున్సిపల్ హైస్కూలు లో బుదవారం పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో జగనన్న విద్యార్థుల ఆరోగ్యంలో భాగంగా ఏ ఎన్ ఎం లు భానుమతి ఆర్ భవాని కె పైడ్రాజు ఆశ వర్కర్ ఈశ్వరమ్మ లు హెచ్ బి స్క్రీనింగ్ టెస్ట్ లు అనగా హిమోగ్లోబిన్ టెస్టులు పాఠశాలలో ఉన్న సుమారు 170 మంది విద్యార్థులకు చేసారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలియజేశారు అందుకని జగనన్న ప్రవేశపెట్టిన అంబలిని చెక్కినీ తప్పకుండా విద్యార్థులు అందరూ తినాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నయీమ్ ,సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు వెంకట్రావు ఆల్తి రామకృష్ణ కే టీవీ లక్ష్మి అశోక్ వై.వి రవికుమార్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## కులగణన...

ప్రజలందరికి సంక్షేమం, సామాజిక న్యాయం అందించడం, అభివృద్ధి సాధించడం ప్రభుత్వాల బాధ్యత. ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలంటే వాస్తవ పరిస్థితులపై సంపూర్ణమైన అధీకృత సమాచారం కావాలి. కొన్ని వేల సంవత్సరాలుగా మన దేశంలో నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో దిగువ కులాలకూ, ఎగువ కులాలకూ మధ్య తీవ్ర అంతరాలున్నాయి. అవి సమసిపోతే తప్ప అభివృద్ధి అసాధ్యం. కనుక కులగణన ఒక తప్పనిసరి అవసరం. 1931లో బ్రిటీష్ పాలనలో చివరిసారి కులగణన నిర్వహించారు. 2011లో అప్పటి యుపిఎ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కులగణన పేరిట సమాచారం సేకరించింది. దాని నిర్దిష్టతలపై సందేహాలున్నాయంటూ ఆ వివరాలను అటకెక్కించింది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కోరుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన అఖిలపక్షం ప్రధాని మోడీని 2021లో కోరింది. ఆ రాష్ట్ర బిజెపి ప్రతినిధి కూడా ఆ బృందంలో ఉన్నా, కేంద్ర సర్కారు మౌనముద్రలోనే ఉండిపోయింది. అనేక సార్లు చేసిన విజ్ఞప్తులు బుట్టదాఖలు కావడంతో తామే చొరవ చూపాలని బీహార్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. గత జనవరి, ఏప్రిల్‌లో కులగణనతోపాటు ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహించింది. బీహార్‌లో కుల గణనను రద్దు చేయాలని కేంద్రంలోని పెద్దల అండదండలతో పాట్నా హైకోర్టు, సుప్రీంకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ వ్యాజ్యాలను పాట్నా హైకోర్టు కొట్టివేయగా, సుప్రీంకోర్టు వాటిని ప్రచురించవచ్చని పేర్కొనడంతో వివరాల వెల్లడికి మార్గం సుగమమైంది.

గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేసిన కుల గణన వివరాలు అనేక వాస్తవాలను సాక్షాత్కరింపజేశాయి. 13.07 కోట్ల బీహార్ జనాభాలో 63 శాతానికి పైగా ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి), అత్యంత వెనుకబడిన తరగతులు (ఇబిసి) ఉన్నారు. ఒబిసిలు మూడున్నర కోట్లు (27.13 శాతం), ఇబిసిలు 4.70 కోట్లు (36.01 శాతం), 2.6 కోట్ల మంది ఎస్‌సిలు (19.65 శాతం), 22 లక్షల మంది ఎస్‌టిలు (1.68 శాతం) ఉన్నారని గణాంకాలు ధ్రువీకరించాయి. జనరల్ కేటగిరీలో ఉన్న ఇతర కులాలు 15.5 శాతం అని, హిందువులు 81.99 శాతం, ముస్లిములు 17.7 శాతం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, ఇతర మతాల వారు ఒక శాతం లోపేనని నివేదిక తెలిపింది. జనాభాకు సంబంధించిన పూరిస్థాయి గణాంకాలు అందుబాట్లో లేకపోవడంతో 1979లో అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం నియమించిన మండల్ కమిషన్ నివేదికే ప్రభుత్వాలకు ఆధారంగా ఉంది. ఆ నివేదిక ఒబిసిలు 52 శాతం ఉంటారని అంచనా వేసింది. ఆ శాతం మరింత ఎక్కువగా ఉంటుందన్న పలువురు సామాజిక అధ్యయనవేత్తల అంచనాలు నిజమని తాజా గణాంకాలు నిర్ధారించాయి.

సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఎన్నో వ్యత్యాసాలున్నాయని తాజా నివేదికలో తేటతెల్లమైంది. ఇప్పుడు అమలు చేస్తున్న విధానాలను మెరుగుపరిచి, పథకాలలో లోపాలను సరిదిద్ది...సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలది. గణాంకాల ఆధారంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని అక్కడి మహా కూటమి ప్రభుత్వం నడుం బిగిస్తే... వివరాలు సేకరించొద్దని, వెల్లడించొద్దని, కేంద్రం సేకరించాల్సిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఎలా సేకరిస్తుందని, వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లుతుందని పిటిషనర్లు, కేంద్రం వాదనలు వినిపించడం విడ్డూరం. తమ వద్ద వివరాలు లేవని, సేకరించడం తమ బాధ్యతని బీహార్ ప్రభుత్వం చేసిన వాదనలను కోర్టులు సమర్థించడం ముదావహం. కులాల వారీగా జనాభా లెక్కలుంటేనే చిక్కులు, అపోహలు తొలగుతాయి. తాజా గణాంకాలు రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న నిబంధనలను అత్యున్నత న్యాయస్థానం పున:సమీక్షించేందుకు దారితీయ వచ్చు. వామపక్షాలు, పలు లౌకిక పార్టీలు కుల గణనను స్వాగతిస్తుండగా, బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. జనాభా ఆధారంగా అణగారిన వర్గాలకు సంక్షేమంలో, అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తే... రాజకీయ సమీకరణాలు మారిపోతాయని, కుల, మత వైషమ్యాలను తిప్పికొడతారని అభివృద్ధి నిరో ధకుల భయం. ఇప్పటికైనా జనహితం దృష్ట్యా జనగణనతోపాటు కులగణనను కేంద్రమే చేపట్టాలి. గతంలో కులాల వారీగా జనగణనకు ప్రయత్నించిన తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు ప్రభుత్వాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోనూ కులగణనకు బీహార్ చూపిన మార్గం స్ఫూర్తి కావాలి.



కీర్తిశేషులు ద్రోణం రాజు శ్రీనివాస మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్గీయ ద్రోణం రాజు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ కుటుంబం ఒక విశ్వవిద్యాలయం అని మరి ముఖ్యంగా స్వర్గీయ ద్రోణం రాజు శ్రీనివాస్ మాకు ఎంతో ఆప్తులని ఆయన నిరంతరం ప్రజల సంక్షేమం కొరకు ప్రజా సేవలో జీవితం గడిపారని అటువంటి మహనీయుడు దగ్గర శిష్యులుగా ఉన్న మేము ఎంతో అదృష్టం చేసుకున్నామని శత్రువులు కూడా హాని చెయ్యని మనస్తత్వం అయిందని అలాగే ఆయన తనయుడుగా ఆయన మరణం అనంతరం రాజకీయం అరంగేట్రం చేసిన శ్రీవత్సవ రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీహరి కే కాత్యాయని కే స్వాతి ఎస్ మంగా సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలలో ఆదర్శప్రాయుడు ద్రోణంరాజు శ్రీనివాస్

### – స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ కు నివాళులర్పించిన ఎంపీ ఎంవీవి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : మాజీ శాసనసభ్యులు,మాజీ వి ఎం ఆర్ డీ ఏ చైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు 3వ వర్ధంతి సందర్భంగా బుధవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ విశాఖ పెద్ద వాల్తేర్ డాక్టర్స్ కాలనీలో ఉన్న ఆయన స్వగృహానికి వెళ్లి అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవివి మాట్లాడుతూ ద్రోణంరాజు శ్రీనివాస్ రాజకీయలలో సౌమ్యుడిగా పేరుగాంచారని ఆదర్శ రాజకీయాలకు శ్రీకరం చుట్టిన వ్యక్తిగా పేరుగాంచారని ఎంవివి కొనియాడారు. అదేవిధంగా శాసనసభ్యునిగా విఎంఆర్డిఏ చైర్మన్ గా విశిష్ట సేవలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా దివంగత ద్రోణరాజు సత్యనారాయణ వారసుడిగా రాజకీయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు..

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యం

### – నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె రాజు



కంచరపాలెం (విజయభాను న్యూస్): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 48వ వార్డు, బర్మా క్యాంపు వై.యస్.ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూ.పీ.హెచ్.సీ) వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిథిగా కె.కె రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించన నాటి నుండి ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటికే అందే విధంగా చేయాలనే ఉద్దేశంతో గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సత్ఫలితాలు సాధించిన ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వార ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు మందులు ఉచిత కళ్ళ జోల్లు ఇచ్చి వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశం ప్రతీ ఒక్కరు ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ,48వ వార్డు ఇంచార్జ్ నీలి రవి,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి,14వ వార్డు కార్పొరేటర్ కతారి అనిల్ కుమార్ రాజు,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,,మండల అధ్యక్షులు జి.వి రమణి,జేసీఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు,రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మీ,దుప్పలపూడి శ్రీనివాసరావు,డైరెక్టర్లు ప్రసాద్,దిడ్డి రమేష్,సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి,రాజన గంగరాజు, పి.పద్మా, అప్పారావు, శంకరరావు,చిరంజీవి,బోగవల్లి గోవింద్, బి.గోవింద్, కె.చిన్న, గురువోజి,యం.గోపి,ఆదిరెడ్డి శ్రీను,గౌష్, రాము, జీవీఎంసీ అధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎంటిఎల్ రూపంలో జిల్లాకు మరో పరిశ్రమ

### వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి

శ్రీకాకుళం, అక్టోబర్ 4: ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో మరో పరిశ్రమ ఏర్పాటు కానుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. పారిశ్రామిక వాడ పైడి భీమవరంలో రణస్థలం మండలం నారువ వద్ద 57 ఎకరాలలో నిర్మించనున్నారని వెల్లడించారు. దీనికి సంబంధించి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎన్ఎసిఎల్ వైస్ ప్రెసిడెంట్ కే. శేషగిరి రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణంతో ప్రత్యక్షంగా పరోక్షంగా 700 మందికి ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు.

## వై సి పీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గరికన ధనలక్ష్మిని సన్మానించిన ఎంపీ ఎంవీవీ



భీమునిపట్నం : విజయబాను న్యూస్ వై సి పీ విశాఖ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తాజాగా 18వ వార్డుకు చెందిన గరికిన ధనలక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి ని విశాఖ పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మంగళవారం రాత్రి తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంలో ధనలక్ష్మి పాత్ర కీలకం కావాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాభినందనలు తెలిపారు. వై సి పీ పార్టీ 18వ వార్డు ఇన్చార్జి పుక్కల ధనలక్ష్మి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమణమూర్తి, సతీష్, ఈశ్వరరావు, ఎల్లాజీ , జ్యోతి, ధనలక్ష్మి, రాంబాబు. ఆప్పోజీరావు, కాసిమ్, అప్పన్న, గోపి, అప్పలస్వామి, వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు

## గాయపడ్డ ధర్మారావు ని పరామర్శించిన ఎంవివి సత్యనారాయణ, పుక్కళ్ళ ధనలక్ష్మి, శంకర్



విశాఖపట్నం : విజయబానున్యూస్ జీవీఎంసీ 18వ వార్డుకు చెందిన దౌలపల్లి ధర్మారావు డివైడర్ ను ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఫిషింగ్ హార్బర్ నుంచి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడ్డ ధర్మారావును చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్చారు. అనంతరం ఆ వైద్యుల ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ లో చేర్చారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగానే ఉంది. ధర్మారావును విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ 18వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పుక్కళ్ల ధనలక్ష్మి శంకర్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మారావుకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆదేశించారు.



33 వ వార్డులో బంగారం మెట్ట సచివాలయం దగ్గర వైఎస్ఆర్సిపి నాయకులు కణితి బ్రహ్మం కొడమంచిలి శ్రీను పిల్లి శివ ఆధ్వర్యంలో స్వర్గీయ ద్రోణం రాజు శ్రీనివాస్ మూడవ వర్ధంతి కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్యాలలి శ్రీనివాస్ సిటీ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి బొడ్డేటి ప్రసాద్ పాల శ్రీహరి అతిథులుగా హాజరయ్యేకార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు కార్యక్రమానికి ఎం గౌరీ శంకర్ గుణ ఈశ్వరమ్మ మచ్చ నూకరాజు సేనాపతి నాయుడు గురు స్వామి కుమారి రేవతి పూతీ కృష్ణారెడ్డి రేవంతు హరి నవీను పీలా రవి తదితర కార్యకర్తలందరూ హాజరయ్యి ద్రోణం రాజు శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించి పేదలకు ఫ్రూట్ పంచడం జరిగింది .



మాజీ శాసన సభ్యులు & మాజీ VMRDA చైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస రావు 3వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన 41వ వార్డు వైఎస్సారసీపీ సీనియర్ నాయకులు & జె సి ఎస్ అర్బన్ క్లస్టర్ ఇంఛార్జి కోడిగుడ్ల శ్రీధర్ సందర్భంగా కోడిగుడ్ల శ్రీధర్ మాట్లాడుతూ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ ఉన్నత వ్యక్తిత్వం కలిగన మనిషి, సౌమ్యుడు, నిరాడంబరుడు, భౌతికంగా దూరమైనప్పటికి ఆయన జ్ఞాపకాలు దక్షిణ నియోజకవర్గ ప్రజల గుండెల్లో నిరంతరం మెదులుతూనే ఉంటాయని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ వి వెలంగిని రావు కళ్యాణ్, రమేష్, ప్రభాత్, చుక్క శ్యామ్ సుందర్ రెడ్డి, రాజాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి గుండె పోటు తో మృతి



యానం మున్సిపాలిటీలో శాంట్రీ వర్కర్ గా పనిచేస్తున్న పాలెపు ఆనంద్ కుమార్ వర్మ (46) గుండెపోటుతో మృతి. మున్సిపాలిటీ లో పనిచేస్తున్న సిబ్బందికి సుమారు 6 నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అయితే మృతుడు కనీసం మందుల షాపు లో మందులు కొనుక్కోడానికి కూడా డబ్బులు లేని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపానికి గురై గుండెపోటు తో మృతి చెందినట్లు సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆరోపించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు మృతుడికి ముగ్గురు పిల్లలు భార్య ఉన్నారు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ట్రినిటి హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు



కాకినాడ రూరల్, : పవర జంక్షన్ వద్ద గల ట్రినిటి హాస్పిటల్లో ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయని కాకినాడ సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కాకినాడలో ట్రినిటి హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య సేవలను అందుబాటులు తీసుకురావడం జరిగిందన్నారు. క్యాన్సరు కూడా ఆరోగ్యశ్రీలోచేర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి డా. కౌశిక్, డా. మోహని విజయ,డా. మురళీకృష్ణ,డా. రాజా, డా. భరత్, డా. బాలు,డైరెక్టర్స్ పాల్, కిషోర్, రిక్కీ గూటం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ద్వారా సమస్యలు పరిష్కారం




రాజాం (విజయభాను న్యూస్) : జగనన్నకు చెబుదాం ద్వారా సమస్యలు పరిష్కారం సాధ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. పలుశాఖల అధికారులుతో సమీక్షించి, జగనన్నకు చెబుదాంలో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

పలువురినుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ ఎం. అప్పారావు, మండలపరిషత్ ప్రత్యేక అధికారి సుధాకర్, తహశీల్దర్ ఎస్.కే రాజు, ఎంపీడీఓ బాసూరీ శంకరరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహస్ర కవి సమ్మేళనంలో రాజాం రచయితలు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం రచయితల వేదిక సభ్యులు కుదమ తిరుమలరావు, పోలాకి ఈశ్వరరావులు అరుదైన గౌరవం పొందారు. కవిసేన, ఆర్ట్ ఫౌండేషన్, తెలుగు రక్షణ వేదికలు సంయుక్తంగా నిర్వహించిన సహస్ర కవిసమ్మేళనంలో తిరుమలరావు, ఈశ్వరరావులు పాల్గొని తమ కవితా పఠనాన్ని వినిపించి ప్రశంసాపత్రాలు సాధించారు. కళారత్న పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో వేయిమందికి పైబడి కవులతో అంతర్జాలం ద్వారా నిర్వహించిన సహస్ర కవితా సమ్మేళనంలో వీరిరువురి కవితా గానం అందరి ప్రశంసలు పొందాయి. అమ్మ తెలుగమ్మ భారతమ్మ అనే అంశాలపై జరిగిన ఈ సమ్మేళనంలో తిరుమలరావు అమ్మంటే శ్వాస, ఈశ్వరరావు అమ్మే తొలిదైవం అనే కవితలను వినిపించారు. వీరికి నిర్వాహక అధినేత పొట్లూరి హరికృష్ణ ప్రశంసాపత్రాలు పంపారు. తిరుమలరావు, ఈశ్వరరావుల ప్రతిభకు మరో అరుదైన సత్కారాలు లభించుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

### ప్రచార వారోత్సవాల్లో రెవెన్యూ మంత్రి ధర్మాన

శ్రీకాకుళం, అక్టోబర్ 04: జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లో ధర్మ ప్రచార వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ముందుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన అరసవల్లిలో ఇవి శాస్త్రోక్తంగా ఆరంభం అయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ.. వారం రోజుల పాటు ధర్మ ప్రచార ఉత్సవాలు జరపాలి అని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో ఉండే అని దేవాలయాల్లో ధర్మ ప్రచార వారోత్సవాలు పెద్ద యెత్తున జరపాలని రూపకల్పన చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు జరగడం చాలా అవసరం. సంస్కృతి పరిరక్షణకు ఎంతో అవసరం. వీటిలో పెద్ద ఎత్తున పౌరులు పాల్గొనాలి. ప్రతి రోజూ దైవ సంబంధిత కార్యక్రమాలు జరుగుతాయి. అలానే స్థానిక కళాకారులకు ప్రోత్సాహం కూడా వీటి ద్వారా దక్కనుంది. కనుక వీటిని వినియోగించుకుని ధర్మ ప్రచారానికి ఆలయాలు ప్రాధాన్యం ఇవ్వాలి. జిల్లాలో ఉండే అని దేవస్థానాలకి నా సహకారం ఉంటుంది. అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

# చంద్రబాబు నిర్దోషని వైసిపి వారికి తెలుసు

### – రోజాకి తమ ప్రభుత్వంలోనే న్యాయం – పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ




కాకినాడ, అక్టోబర్ 4: 14 ఏళ్లపాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు నిర్దోషని అధికార వైకాపా వారికి తెలుసని అతన్ని కావాలనే అక్రమంగా కేసుల్లో ఇరికించి జైలు పాలు చేశారని, అలాగే మంత్రి రోజాకు చెందిన వీడియో ఫిలిం ఎవరు బయటకు విడుదల చేశారో వారిని అరెస్ట్ చేయాలని లేని పక్షంలో వచ్చే తమ టీడీపీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ఈ సందర్భంగా కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ తమ పార్టీ అధినేత చంద్రబాబును కావాలనే అన్యాయంగా అక్రమంగా జైలు పాలు చేసి వారంతా వికృత ఆనందం పొందుతున్నారన్నారని, చంద్రబాబు చేసిన తప్పు నిరూపణ చేయలేక వైకాపా వాళ్లు తమలో తామే మదన పడుతున్నారన్నారన్నారు. మంత్రి రోజాకు చెందిన వీడియోలు బయటకు తాము విడుదల చేయలేదని ఆమె ఈ వీడియోలపై రాష్ట్ర మహిళా కమిషన్కు ఫిర్యాదు చేసిందని అక్కడ న్యాయం జరగని పక్షంలో తమ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే న్యాయం చేస్తామని చెప్పారు. తమ పార్టీ నాయకుడు బండారు సత్యనారాయణమూర్తి రోజా గురించి మాట్లాడితే అతనిపై ఆమె ఫిర్యాదు చేసిందని ఆమె కూడా ఇతరులను కూడా అదే విధంగా హేళనగా, అవమానం చేస్తూ మాట్లాడిందన్న సంగతిని ఆమె మర్చిపోయిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న రోజాకు చెందిన వీడియోలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వీడియోలపై విచారణ వేసి ఆమెకు న్యాయం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ–జనసేన విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వర్మ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అనిశెట్టి సత్యనారాయణ రెడ్డి, దేవరపల్లి రామారావు, బర్లంకి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## సీఎం జగన్ కు భవిష్యత్తులో ఓటమి ఖాయం : మాజీ మంత్రి కోండ్రు

### రాజకీయ కుట్రతో చంద్రబాబుపై అక్రమ స్కిల్ కేసు




రాజాం : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక రిలే నిరాహారదీక్షను కార్యక్రమం మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించారు. చంద్రబాబు పై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు నిరసనగా "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు అభిమానులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆంక్షలు అక్రమ కేసులు తో రాష్ట్రాన్ని వైసీపీ నేతలు అతలా కుతలం చేస్తూ రాజయ్యంగం కల్పిస్తున్న హక్కులను కాలరాస్తున్నారని కోండ్రు మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబు గారిపై అక్రమ కేసు పెట్టారు. ఆధారాలు లేని ఆరోపణలతో జైల్లో పెట్టారు. అక్రమ అరెస్టుతో, విచారణ పేరుతో పెద్దాయనను వేధించారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అవినీతి మయంలో నిండా మునిగిన వ్యక్తి అన్నారు. నిజాయతీ గల వ్యక్తి చంద్రబాబుకు అవినీతి ఆరోపణలు అంటగడుతూ పన్నిన కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు అన్నారు. భవిష్యత్తులో ఓటమి తప్పదని భావించిన జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి కుట్ర పూరిత రాజకీయాలకు తెరలేపారన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షల మంది యువతకు, మహిళలకు శిక్షణ ద్వారా వేల మందికి ఉద్యోగాలు అందిస్తే, కుంభకోణం అని ఏ విధంగా అంటారని కోండ్రు ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు, దీనిపై న్యాయపోరాటం చేస్తాం అన్నారు. భవిష్యత్తులో జనసేనా తేదేపా కూటమితో 175 కు 175 సీట్లు గెలిచి చంద్రబాబును రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేస్తామని కోండ్రు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు. గురవాన నారాయణ రావు. పొట్టా చిట్టిబాబు. వంగా వెంకటరావు. టంకాల కన్నం నాయుడు. ఎస్ రమేష్ కుమార్. నీలయ్య మాస్టర్. మజ్జి శ్రీను. ముగడ శ్రీను వాసరావు. వెగిరెడ్డి శంకర్. మాడుగుల జయరాం. హరి. పిల్లా సత్యం నాయుడు. జిటి నాయుడు. ధనుంజయ. అడపా శ్రీను. కొంపల్లి రవీంద్ర తదితర నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

### – జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం అక్టోబర్ 04:- నగరంలో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 37, 38, 39 వార్డుల పరిధిలోని రెల్లి వీధి, ఫిషింగ్ హార్బర్, పోర్టు రోడ్డు, పూర్ణ మార్కెట్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెల్లి నుండి దిగువరెల్లి వీధి వరకు కాలువలలో వ్యర్థాలు సరిగా తీయడం లేదని, చాలాచోట్ల చెత్త పోగులు కనిపిస్తున్నాయని, పలు ప్రాంతాలలో రోడ్లపై పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని, వెంటనే కాలువలు రోడ్లు శుభ్రం చేసి చెత్త పోగులు ఎత్తించాలని, కాలువలు శుభ్రం చేసిన వెంటనే ఆ ఫోటోలు కమిషనర్ కార్యాలయానికి పంపించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఏ రోజు వ్యర్థాలు అదే రోజు తొలగించి, ఆ వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కి తరలించాలన్నారు.

అనంతరం పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగుచూచనలు చేశారు. రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఇంకా పూర్తిస్థాయిలో మార్పు చేయలేదని వాటిని వెంటనే మార్చి రోడ్డు నిర్మాణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## జాతీయ పోటీలకు శ్రీ కృష్ణ విద్యామందిర్ విద్యార్థులు



(ద్వారకా నగర్ – విశాఖ దక్షిణ) : దేశవ్యాప్తంగా 24 వేల విద్యా సంస్థలు భారతీయ విద్యా కేంద్రం నిర్వహిస్తుంది అని శ్రీ కృష్ణ విద్యా మందిర్ వ్యవస్థాపకుడు టి.వి.ఎస్.రావు వెల్లడించారు. ఆయన బుధవారం ద్వారకా నగర్ లో గల పాటశాల లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కూడా నేటి తరం విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. వేద గణిత విద్య మేళా పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ చూపారు అన్నారు. వారిలో సృజనాత్మకత వెలికి తీసి శాస్త్రవేత్తలు గా తయారు చేయడానికి ఈ పోటీలు దోహదం చేస్తాయి అన్నారు. దేశ వారసత్వం విశిష్ఠత విద్యార్థులకు బోధిస్తున్నాము అన్నరు. పాటశాల, జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో గెలిచిన విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు అన్నారు. గుంటూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఏపి, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు అన్నారు. జాతీయ పోటీలకు తమ విద్యార్థులు 13 మంది ఎంపిక అయ్యారు అని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ వి.నర్మద మాట్లాడుతూ,వేద గణితం, విజ్ఞాన్ మేలా పోటీలలో ప్రతిభ చూపిన తమ విద్యార్థులు జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అన్నారు. జానపద, వేద గణితం, విజ్ఞాన్ మేళా తదితర పోటీలలో బహుమతులు సాధించారు అని పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబర్ నాలుగు నుంచి ఏడవ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ మీరట్ నగరంలో జరిగే జాతీయ పోటీలలో 13 మంది విద్యార్థులు పాల్గొంటారు అన్నారు. వీరంతా ఏడు నుంచి పదో తరగతి చదువుతున్నారు అని తెలిపారు. మీడియా సమావేశంలో పాటశాల ఉపాధ్యాయులు సౌజన్య, అనురాధ, ప్రసాద్, వైసాలి చౌదరి, సోనేస్వరీ, దేవి విద్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంటి బిడ్డ కడుపు నిండా

# పాలు తాగాలంటే..!





శిశువులకు తల్లి పాలే ఆహారం.. వాటిని కడుపు నిండా తాగినప్పుడే వారి ఆకలి తీరుతుంది. అయితే కొంతమంది తల్లుల్లో పాల ఉత్పత్తి తగినంతగా లేకపోవడం, పలు కారణాల రీత్యా పిల్లలు స్తన్యాన్ని అందుకోలేకపోవడం.. వల్ల చిన్నారులు బొజ్జ నిండా చనుబాలు తాగలేకపోతుంటారు. దీనివల్ల వారికి సంపూర్ణ పోషకాలు అందక దీర్ఘకాలిక అనారోగ్యాలు తలెత్తే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అందుకే చంటిబిడ్డలు పాలు తాగకపోవడానికి అసలు కారణాలేంటో తెలుసుకొని.. వాటిని సరిదిద్దుకోవడం తల్లుల బాధ్యతే అంటున్నారు. ఈ క్రమంలో బాలింతలు కొన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవాలని చెబుతున్నారు.

**ఆకలిని పసిగట్టడమెలా?!**

పసి పిల్లలు తమకు ఆకలేస్తోందని, కడుపు నిండిందని చెప్పలేరు. అందుకే రోజుకు 8-12 సార్లు నిర్ణీత వ్యవధుల్లో తల్లులు పిల్లలకు పాలివ్వాల్సి ఉంటుందంటున్నారు నిపుణులు. ఇక సాధారణంగా ఒకసారి బేబీ కడుపు నిండా పాలు తాగడానికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుందట! అయితే చిన్నారి కడుపు నిండా పాలు తాగుతోందా? లేదా? అన్న విషయం తెలుసుకోవడానికి ఓ సులభమైన పద్ధతుందంటున్నారు నిపుణులు. అదేంటంటే..! సాధారణంగా కడుపు నిండా పాలు తాగే చిన్నారులు రోజులో కనీసం 6-8 సార్లు మూత్రవిసర్జన, మూడుసార్లు మల విసర్జన చేస్తారట! ఇలా చేస్తున్నట్లయితే వాళ్లు కడుపు నిండా పాలు తాగుతున్నట్లే లెక్క అని అంటున్నారు నిపుణులు.. అలాగే వాళ్లకు వేళకు ఆకలవుతున్నట్లుగా తల్లులు భావించి నిర్ణీత వేళల్లో పిల్లలకు పాలివ్వాలని సూచిస్తున్నారు.

**మసాజ్ మంచిదే!**

తల్లి స్తన్యం నుంచి వచ్చే పాలు సరిపోక, నోటికి అందక.. నిపుల్ నోట్లో పెట్టినప్పుడు ఊరికే చప్పరిస్తుంటారు కొందరు పిల్లలు. దాంతో వాళ్లు పాలు తాగుతున్నారనుకుంటాం.. కానీ అలా ఎంత సేపు చేసినా వారి కడుపు నిండదు. అందుకే చనుబాలిస్తున్నప్పుడు రొమ్మును వెనక నుంచి కాస్త ఒత్తడం వల్ల పాలు చిన్నారి నోటికి అందడంతో పాటు రొమ్ముల్లో పాల ఉత్పత్తి సైతం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ప్రసవం అయిన తొలి రోజుల్లో తల్లుల్లో పాలు పడడానికి ఈ ప్రక్రియ మరింతగా తోడ్పడుతుంది. అంతేకాదు.. ఇలా స్తన్యాన్ని ప్రెస్ చేయడం, రొమ్ముల్ని మర్దన చేయడం వల్ల కూడా పాల ఉత్పత్తి సుమారు 48 శాతం పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా పాల గ్రంథుల్లో నిండిన పాలను చిన్నారి ఎప్పటికప్పుడు తాగడం వల్ల పాల ఉత్పత్తి క్రమంగా పెరుగుతుంది.. వయసుతో పాటే పెరిగే వారి ఆకలీ తీరుతుంది.

**రెండు వైపులా ఇస్తున్నారా?**

తల్లి పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలన్నా, పిల్లల బొజ్జ నిండాలన్నా వాళ్లు రెండు స్తన్యాల్లో ఉత్పత్తయ్యే పాలు సమానంగా తాగాలంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. ఓ 20 నిమిషాల పాటు ఫీడింగ్ ఇస్తున్నట్లయితే.. పది నిమిషాలు కుడి రొమ్ము పాలు తాగేలా, మరో పది నిమిషాలు ఎడమ రొమ్ము పాలు తాగేలా చూడాలి. లేదంటే తలా ఓ ఐదు నిమిషాల చొప్పున రెండుసార్లు బేబీ పొజిషన్ మార్చి పాలిచ్చినా సరిపోతుంది. ఎందుకంటే ఇలా రెండువైపులా సమానంగా పాలిస్తే పాల గడ్డలు ఏర్పడకుండా ఉండడంతో పాటు ఎక్కువ మొత్తంలో పాలు ఉత్పత్తవుతాయంటున్నారు నిపుణులు. ఫలితంగా చిన్నారులు కడుపు నిండా పాలు తాగి వయసు ప్రకారం బరువు పెరిగే అవకాశాలూ ఎక్కువే!

**'కంగారూ కేర్'తో ఫలితం!**

తల్లీబిడ్డలిద్దరి ఒంటి స్పర్శ ఒకరికొకరు తాకినప్పుడు ఇద్దరూ ఏదో తెలియని మధురానుభూతికి లోనవుతారంటారు. అయితే చనుబాల ఉత్పత్తి పెంచడంలోనూ ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే 'కంగారూ కేర్' పద్ధతికి ఆదరణ పెరుగుతోందని చెప్పాలి.

ఇందులో భాగంగా తల్లి దుస్తులేవీ లేకుండా తన చిన్నారిని ఎదపై పడుకోబెట్టుకోవడం వల్ల చిన్నారికి ఆమె స్పర్శ తెలిసిపోతుంది. అంతేకాదు.. ఇలా చేయడం వల్ల బుజ్జాయి తమ తల్లి వాసనను పసిగట్టి.. చనుమొనల్ని వెతికి వాటిని అందుకుంటారని, తద్వారా వారికి పాలు తాగడం అలవాటవుతుందని, ఫలితంగా తల్లిలోనూ పాల ఉత్పత్తి క్రమంగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**ఫీడింగ్ పొజిషన్స్ చెక్ చేసుకున్నారా?**

పాపాయి యాక్టివ్‌గా పాలు తాగాలన్నా, తద్వారా తల్లి స్తనాల్లో పాలు ఎక్కువగా ఉత్పత్తి కావాలన్నా పాలిచ్చే పొజిషన్స్ కూడా కీలకమే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే పిల్లలు పాలు తాగే భంగిమ వారికి సౌకర్యవంతంగా లేకపోతే కూడా వారు పాలు తాగడానికి ఆసక్తి చూపించరట! అందుకే ఇటు మీకు, అటు పాపాయికి కంఫర్టబుల్‌గా ఉండే భంగిమలో కూర్చోవడం లేదంటే పడుకోవడం, ఈ క్రమంలో ఫీడింగ్ పిల్లో/సాధారణ దిండు వంటివి ఉపయోగించడం.. చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

**బాటిల్ ఫీడ్ ఇవ్వాలనుకుంటే..!**

సాధారణంగా ఆరు నెలల దాకా పిల్లలు పూర్తిగా తల్లి పాల పైనే ఆధారపడతారు. అయితే ఆ తర్వాత తల్లిపాలతో పాటు ఘనాహారం కూడా అలవాటు చేస్తారు. ఇక ప్రసవానంతర సెలవు ముగించుకొని తిరిగి ఉద్యోగాలకు వెళ్లే తల్లులూ చాలామందే! ఇలాంటప్పుడు చనుబాలే అయినా బాటిల్ రూపంలో అందించాలనుకుంటారు అమ్మలు . ఈ క్రమంలో బ్రెస్ట్ పంప్ సహాయంతో పాలు తీయడం, వాటిని భద్రపరచడం.. వంటివి చేస్తారు. ఇలా చేసినప్పటికీ డ్యూటీకి వెళ్లే ముందు, తిరిగి వచ్చాక.. వీలైనప్పుడల్లా తల్లి నేరుగా చిన్నారికి పాలివ్వడం మాత్రం మానద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే పంప్ సహాయంతో పాలు తీయడం కంటే.. చిన్నారి నేరుగా తాగినప్పుడే పాల ఉత్పత్తి తగ్గకుండా ఉంటుందని చెబుతున్నారు. ఇక తల్లి అందుబాటులో లేనప్పుడు, ఆ తీసిన పాలను బాటిల్ ద్వారా పట్టడం కాకుండా.. స్పూన్, చిన్న కప్పు సహాయంతో వారికి తాగించడం అలవాటు చేయాలంటున్నారు. ఎందుకంటే బాటిల్ నిపుల్ ద్వారా పాలు పీల్చేటప్పుడు గాలి కూడా వారి కడుపులోకి చేరి గ్యాస్ట్రిక్ సమస్యలకు దారితీయచ్చు. కాబట్టి ఈ విషయంలో తగిన జాగ్రత్త వహించాలి. ఇక వీటితో పాటు తల్లి రొమ్ముల్లో ఎక్కువ పాలు ఉత్పత్తవడానికి నిపుణుల సలహా మేరకు చక్కటి పోషకాహారం, సప్లిమెంట్స్ కూడా వాడచ్చు. మరి, మీ చిన్నారులు బొజ్జ నిండా పాలు తాగడానికి మీరు ఎలాంటి చిట్కాలు పాటిస్తున్నారు? చనుబాల ఉత్పత్తిని పెంచుకోవడానికి ఎలాంటి పోషకాహారం తీసుకుంటున్నారు? మాతో పంచుకోండి. మీరిచ్చే సలహాలు, చిట్కాలు.. ఎంతోమంది తల్లులకు మార్గనిర్దేశనం చేయచ్చు..!

# యాంటీ బాయిటిక్స్‌తో జాగ్రత్త!



సగానికి సగం మంది మహిళలకి తప్పుడు యాంటీ బాయిటిక్స్ఎందుకు ? నూతనంగా జరిగిన పరిశోధనలో సగానికి సగం మంది మహిళలు యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లకు తప్పుడు యాంటి బాయిటిక్స్ ఇచ్చినట్లు గమనించామని అన్నారు. ఇలా చాలా సార్లు చేసినట్లు తెలుస్తోంది. ల్యాబ్ రి పోర్టు రాకముందే మందులు ఇచ్చినట్లు సమాచారం. మహిళలు ఎవరైతే యోరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ తో సత మత మౌతున్నారో యూరిన్ కల్చర్ టెస్ట్ చేయించి రిపోర్ట్ వచ్చిన తరువాతే యాంటీ బాయిటిక్స్ తీసుకోవాలే తప్ప ముందుగా కాదని సూచించారు. సగానికి సగం మంది మాహిళలు.యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ మొదలైన వెంటనే తప్పుడు యాంటీ యాంటీ బాయిటిక్స్ వాడడం గమనించామని ఇటీవలి జరిగిన పరిశోదనలో వెలుగు చూసింది.వాషింగ్ టన్ యూనివర్సిటీ సెంట్ లూయీస్ జర్నల్ లో ప్రచురించింది. ఇన్ఫెక్షన్ కంట్రోల్ వ్యాస్టిటూల్ ఎపిడమాలజీ ఆఫ్ సొసైటీ ఫర్ హెల్త్ కంట్రోల్ ఎపిడమాలజీ ఆఫ్ అమెరికా యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ పై ప్రజలు పోరాడు తున్నారని యాంటీ బాయిటిక్స్ ఇన్ఫెక్షన్ పై వినియోగం పై పరిశోదనలు అవసరమని నిపుణులు పేర్కొన్నారు. యాంటీ బాయిటిక్స్ చాలా ప్రమాదకరమని మందులు చాలా అలోచించి వేరొకరి సలహా సంప్రదించాలని భావిస్తే తప్పకుండా సలహా తీసుకున్న తరువాతే మందులు తీసుకోవాలని డాక్టర్ కతేరినే కంప్బెల్ అన్నారు. ఎం పి హెచ్ డైరెక్టర్ ఆఫ్ లేబర్ హెల్త్ అండ్ బర్త్ మెటర్నల్ స్పెషల్ కేర్ యాలె న్యూ హిస్పిటల్కనెక్టెడ్ యంటిబాయిటిక్స్ రెసిస్టన్స్ ఉండాలని అంటే యంటి బాయిటిక్స్ తీసుకున్న తట్టుకునే శక్తి ఉండాలని అన్నారు.

ఈ మధ్య కాలం లో జరిగిన పరిశోధనలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలాలో యాంటీ బాయిటిక్స్ వాడడం వల్లే వచ్చే మార్పులపై పరిశోదన చేయాలని ప్రణాళిక రూపొందించారు ఈ అంశం పై పరిశోధన చేస్తున్న శాస్త్రజ్ఞ్యులు ఒక ప్రాంతంలో మించి మారో ప్రాంతం లో ఉంటున్నాయని సమస్య ప్రస్తుత్తం బోర్డు పరిదిలో ఉందని తేల్చారు. దాదాపు 670-450 మంది మాహిళలు ఈ పరిశోదనాలో పల్గోన్నారని యాంటీ బాయిటిక్స్ తీసుకున్న వారే అని దీర్ఘకాలం పాటు యాంటి బాయిటిక్స్ వాడిన వారే అని పరిశోధకులు వెల్లడించారు. యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ సహాజంగా వచ్చే సమస్యే అని యాంటి బాయిటిక్స్ ఇవాల్సిన అవసరం ఉందని ఆరోగ్యవంతమైన జనాభాకు వారిని గుర్తించాలని వారికీ సరైన వారికీ సరైన మార్గ దర్శకాలు సూచించాలని అసి స్టెంట్ట్ ప్రొఫెసర్ మెడిసిన్ సర్జరీ వాషింగ్ టన్ యునివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ మాట్లాడుతూ అయినప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కువగా వాడు తున్నారన్నా రన్న విషయాన్ని గమనించామని అన్నారు. యాంటి బాయిటిక్స్ ఇమ్పొటేంట్ మారుస్తుందని అన్నారు. అంటే దీని అర్ధం లక్షణాలను అభివృధి ని నియంత్రిస్తుందని నిపుణులు అభిప్రాయ పడ్డారు. ఈ మందు ల వాడకం వల్ల దీర్ఘకాలం తరువాత ప్రభావం చూపిస్తాయని అన్నారు. ఈ విషయంలో డాక్టర్ ఫెలిస్ గేర్నిష్ వేల మందికి చికిత్స చేసినట్లు తెలిపారు. కాలిఫోర్నియా కు చెందిన డైరెక్టర్ ఇంటి గ్రెటివ్ మెడికల్ గ్రూప్ కు చెందిన ఈమె మైక్రోబ్లోంను ఇబ్బంది పెడు తున్నదని ఆమె అన్నారు.

స్త్రీలలో మాత్రమే అలా ఎందుకు జరుగుతుంది? అన్నప్రస్నకు సమాధానంగా డాక్టర్లు దీమిమి అర్ధం చేసుకోడంలో సంరక్షిన్చుకోడం లో విఫల మౌతున్నారని గర్నేష్ అన్నారు. లేదా వివిధ రకాల కంబి నేషన్ లో ఇచ్చే మందులు ఇవ్వడం వల్ల కారణం కావచ్చని. యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ యురిన్ కల్చర్

తరువాత చికిత్స చేయాలని సూచించారు. యాంటి బాయిటిక్స్ అదేపనిగా వాడితే అయాప్రాంతలాలో తక్కువ ప్రభావం చూపుతాయని నిపుణులు విశ్లేషించారు. ఉదాహరణకు అమాక్షొలిన్ మందు ను గేర్ష్ పేర్కొన్నారు. మొదట్లో ఆ మందు పని చేసిందని ఇప్పుడు ఆ మందు పెద్దగా ప్రభావ వంతంగా పని చేయడం లేదని ఇన్ఫెక్షన్ సృషించే స్ట్రైన్ మరింత బలంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిలో ఉత్పత్తిదారులు కొన్ని పరిస్థితులు ఎదురౌతున్నాయని. అన్నారు' యాంటి బాయిటిక్స్ ను తట్టుకో గలిగే శక్తి రోగులకు ఉండాలని ఆవిధంగా ఉత్పత్తులు ఉండాలని అన్నారు.. అయితే చికిత్స ఒక్కోసారి విఫలం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. యాంటి బాయిటిక్ తట్టు కునేందుకు ఆరోగ్య సంరక్షణ ఖర్చుతో కూడుకున్నదని పేర్కొన్నారు. ఈ పరిశోదన మంచి ఫలితాలు ఇచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లు రకరకాల బ్యాక్టీరియా ఉంటుందని అది ఎదో తెలుసుకోవాలని అప్పుడే ఏ యాంటీ బాయిటిక్స్ పని చేస్తాయో నిర్ణయించడం అసాధ్యమని.అన్నారు.


యురిన్ కల్చర్ చేసిన మూడు రోజులలో బ్యాక్టీరియా ల్యాబ్ లో తెలుస్తుందని స్పష్టం చేసారు. యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ చాలా సింపుల్ అయితే కిడ్నీ సమస్య కూడా ఉంటె సమస్య తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషించారు. ఈ పరిశోదన లో స్త్రీలు యు టి ఐ ద్వారా వచ్చే సమస్యలు మరింత తీవ్రం కాకూడదన్నదే లక్ష్యమని దీని ఆధారంగా నే ఏ యాంటీ బాయిటిక్స్ వినియోగించాలో నిర్దారిస్తామని అన్నారు. యాంటీ బాయిటిక్స్ కిడ్నీ పై ఎలాంటి ప్రభావం చూపుతుంది? అన్న సందేహం వెలిబుచ్చారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తిరిగి చికిత్స చేయించుకోలేక పోతున్నారనిఅన్నారు .

చికిత్స తీసుకోవాలా వద్ద అన్న ఆలోచనలో రోగులు ఉన్నరాని అన్నారు ఈ విధానంలో మార్పు తీసుకు రావాలని నిపుణులు అభిప్రయా పడ్డారు. ఇమ్యునిటీ విషయంలో ఏ మాత్రం సర్దుకు పోయినా గర్భం దాల్చిన సమయంలో సరైన చికిత్స చేయక పోయినా సమస్యే అని హెచ్చరించారు. సరైన సమయం వచ్చే వరకు నిరీక్షించక తప్పదని అన్నారు.యురినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ కు యాంటీ బాయిటిక్స్ ఇచ్చిన వారిపైన తీసుకున్న వారిపైన చార్యాలు తీసుకోవాలి? ఎవరిని మనం అనుమానించాలి? యురినరీ ట్రాక్ లక్షణం సత్వరం గుర్తించాలి. యూరిన్ కు ఎన్నిసార్లు వెళు తున్నారు? మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి ఉంటుందా? ముఖ్యంగా యురిన్ కల్చర్కు ఒత్తిడి చేయండి. యురిన్ కల్చర్ వల్ల ఎటువంటి బ్యాక్టీరియా ఉందొ తెలుస్తుంది.

అవసర మైన పక్షంలో మళ్ళీ మళ్ళీ పరీక్షాలు చేయించండి. కొద్ది సేపు వేచి చూడండి. వెంటనే చికిత్స చేయాల్సిన అవసరం లేదు. ఈసమస్యవంద సంవత్సరాలుగా ఉంది ఉండవచ్చు. దీని వల్ల చనిపోరు దీనికోసం యురిన్ కల్చర్ రిపోర్ట్స్ వచ్చేవరకు హెర్బల్ రేమిదీస్ చేయించు కోవచ్చు సహజంగా శరీరంలో అవయవాలు వాటికీ అవే చికిత్స చేసుకుంటాయి ఈ పరిశోదన కేవలం మంచి చికిచ అందించాలన్నదే మాప్రయత్నం అని అంటున్నారు నిపుణులు. ఆతిగా యాంటీ బాయిటిక్స్ వాడితే అంతే.

# గుండెపోటు ముప్పు 3 రెట్లు అధికం..?

## లాన్సెట్ జర్నల్‌లో స్వీడన్ నిపుణుల అధ్యయన నివేదిక



ఇంటర్నెట్ డెస్క్: కొవిడ్-19 బారినపడిన వారిలో చాలా మంది భయంతోనే ప్రాణాలు కోల్పోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో కొవిడ్-19 బారినపడే వారిలో తొలి రెండు వారాల్లో గుండెపోటు ముప్పు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ అధ్యయన నివేదిక ప్రముఖ అంతర్జాతీయ జర్నల్ 'ది లాన్సెట్'లో ప్రచురితమైంది. కొవిడ్ రోగులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అంచనా వేసేందుకు స్వీడన్‌లోని ఉమెయా యూనివర్సిటీ పరిశోధకులు ఫిబ్రవరి 1 నుంచి సెప్టెంబర్ 14, 2020 వరకు ఓ అధ్యయనం చేపట్టారు. కొవిడ్-19 పాజిటివ్ వచ్చిన 80వేల మందిని, మరో 3లక్షల 48వేల సాధారణ పౌరుల ఆరోగ్యంతో పోల్చి చూశారు. ఇందులో భాగంగా కొవిడ్-19 బారినపడిన వారిలో తొలి రెండు వారాల్లో గుండె గోడ కండరాలకు సంబంధించిన (గుండెపోటు) సమస్యతో పాటు స్ట్రోక్ ముప్పు మూడు రెట్లు పెరిగినట్లు కనుగొన్నట్టు ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ఉమెయా యూనివర్సిటీ నిపుణులు ఓస్వాల్డో ఫాన్‌సెకా పేర్కొన్నారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్య సమస్యలు (Comorbidities), వయసు, లింగము, సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని చూసినా.. ఇదే విధమైన ఫలితాలు వచ్చినట్లు చెప్పారు.

**అందుకే వ్యాక్సిన్ కీలకం..**

కొవిడ్-19 సోకిన వారిలో గుండె గోడ కండరములకు సంబంధించిన సమస్యల ముప్పును తాజా అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని ఉమెయా యూనివర్సిటీకి చెందిన మరో నిపుణుడు ఇయోఅన్నీస్ కట్సోలారీస్ స్పష్టం చేశారు. అందుకే కొవిడ్ చికిత్సా విధానంలో వీటిని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. వీటితో పాటు వ్యాక్సిన్ తీసుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా గుండెపోటు ముప్పు పొంచివున్న వృద్ధులు వ్యాక్సిన్ తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. అధ్యయనంలో భాగంగా స్వీడెన్ నేషనల్ హెల్త్ ఏజెన్సీ, నేషనల్ బోర్డ్ ఆఫ్ హెల్త్ అండ్ వెల్ఫేర్‌లో నమోదైన కొవిడ్ రోగుల సమాచారాన్ని పరిగణలోకి తీసుకున్నారు. అంతకుముందే గుండెపోటు వచ్చిన వారి జాబితాను ఈ అధ్యయనం నుంచి తొలగించారు. ఒకవేళ వారిని పరిగణలోకి తీసుకుంటే గుండెపోటు ప్రమాదాన్ని అంచనా వేయడం కష్టంగా మారుతుందని అధ్యయనంలో పాల్గొన్న మరో నిపుణులు క్రిస్టర్ లిండ్‌మార్క్ పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వ్యాక్సిన్ ప్రాధాన్యతలను తాజా అధ్యయనం మరోసారి గుర్తుచేస్తోందని సూచించారు.

## టీకా తీసుకుంటే.. వైరస్ ముప్పు 3రెట్లు తగ్గినట్లే..!

లండన్: వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినప్పటికీ కరోనా వైరస్ మహమ్మారి ఉద్ధృతి మాత్రం ఆగడం లేదు. కొన్ని దేశాలు వ్యాక్సిన్ కొరత ఎదుర్కొంటుండగా.. మరికొన్ని దేశాల ప్రజలు వ్యాక్సిన్ తీసుకోవడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వారికి వైరస్ నుంచి మూడో వంతు ముప్పు తప్పినట్లేనని బ్రిటన్ పరిశోధకులు పేర్కొన్నారు. లక్షణాలు కనిపించనప్పటికీ డెల్టా వేరియంట్ వంటి కొత్తరకాల నుంచి రక్షణ పొందవచ్చని తాజా అధ్యయనంలో వెల్లడించారు. కరోనా వైరస్ వ్యాప్తి, వ్యాక్సిన్‌ల ప్రభావాన్ని అంచనా వేసేందుకు ఇంపీరియల్ కాలేజ్ లండన్‌కు చెందిన పరిశోధకులు జూన్ 24 నుంచి జులై 12 మధ్యకాలంలో ఓ అధ్యయనం జరిపారు. దాదాపు 98వేల మందిపై అధ్యయనం చేపట్టగా.. ఇందులో రెండు డోసులు తీసుకున్న వారిలో సగం మందికి మాత్రమే వైరస్ బారినపడే అవకాశం ఉన్నట్లు గుర్తించారు. కొవిడ్ లక్షణాలు కనిపించినవారిలోనూ వైరస్‌ను ఎదుర్కొనే సమర్థత 59శాతం పెరిగినట్లు కనుగొన్నారు. ఇక పాజిటివ్ వచ్చిన వాటిలో 254 నమూనాలకు జీనోమ్ సీక్వెన్సింగ్ చేపట్టగా.. వాటిలో ఎక్కువగా డెల్టా వేరియంట్‌వే ఉన్నట్లు లండన్ పరిశోధకులు పేర్కొన్నారు.

**టీకా తీసుకున్న వారిలో వైరల్ లోడ్ తక్కువే..**

వ్యాక్సిన్ తీసుకోని యువకుల్లో ఇన్‌ఫెక్షన్‌లు, ఆస్పత్రి చేరికలకూ ఉన్న సంబంధాన్ని తాజా అధ్యయనంలో నిపుణులు గుర్తించారు. గతంలో వైరస్ సోకిన వారికి డెల్టా వేరియంట్ తోడై మరోసారి వ్యాప్తి చెందే ప్రభావం ఉందని కనుగొన్నారు.

# జివిఎంసిని సందర్శించిన కర్ణాటక రాష్ట్ర దేవనగిరి కార్పోరేటర్ల బృందం




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖ నగరపాలక సంస్థకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ బృందానికి జివిఎంసి నందు చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం జివిఎంసి సమావేశ మందిరంలో వివరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మహా విశాఖ నగరపాలక సంస్థ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేస్తుందని తెలిపారు. విశాఖ కార్పొరేషన్ పరిధిలో 24 లక్షల జనాభా, 680 స్క్వేర్ చదరపు అడుగుల విస్తీర్ణంలో 8 జోన్లుగా, 98 వార్డులుగా విస్తరించి ఉందని దేవనగిరి కార్పొరేషన్ బృందానికి తెలిపారు. పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను, వాలంటీర్ల వ్యవస్థను స్థాపించిందని, జివిఎంసి పరిధిలో ప్రతి 1000 కుటుంబాలకు ఒక సచివాలయం ఉందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీరు పనిచేస్తున్నారని తెలిపారు. జివిఎంసిలో ఇంజనీరింగ్ విభాగం, ప్రజా ఆరోగ్యపు విభాగం, రెవిన్యూ, యుసిడి, పట్టణ ప్రణాళిక విభాగాలతో పాటు ఇతర శాఖలు ముఖ్యంగా పనిచేస్తున్నాయని తెలిపారు. గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ 4వ స్థానం సాధించిందని, పర్యావరణ హిత నగరంగా విశాఖను అభివృద్ధి పరుచుటకు ఎకో వైజాగ్ కార్యక్రమాన్ని జివిఎంసి ప్రవేశ పెట్టిందన్నారు. అలాగే నగర సుందరీకరణకు అనేక చర్యలు చేపట్టామని బస్సు భే లు, మోడరన్ టాయిలెట్స్, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ట్రాఫిక్ నియంత్రణకు కూడళ్ళు అభివృద్ధి, సమృద్ధిగా తాగునీరు, త్రిబుల్ ఆర్ సెంటర్ ల ద్వారా రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగించిన పాత వస్తువులను ఉపయోగించి మరల పునర్వినియోగం లోనికి తేవడం, బయో మైనింగ్ ప్లాంట్, స్పోర్ట్స్ హెరినా, ఆక్వా స్పోర్ట్స్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రజలకు 24/7 తాగునీరు అందించేందుకు తాగునీటి ప్రాజెక్టుల వివరాలను జివిఎంసి పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేవనగిరి కార్పొరేటర్ల బృందానికి తెలియజేశారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బి.హెచ్.వినాయక్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో పరిశుభ్రతతో సుందరంగా కనిపిస్తుందన్నారు. ఇక్కడ అమలు చేస్తున్న ప్రాజెక్టులు ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని, ఇదే తరహాలో దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కౌన్సిల్ సభ్యులకు విశాఖ నగర మేయర్ జ్ఞాపికలను శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైయస్సార్ పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, దేవనగిరి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ యశోద, స్టాండింగ్ కమిటీ చైర్మన్లు అబ్దుల్ రషీద్, మీనాక్షి జగదీష్, ఇతర కార్పొరేటర్ల బృందం, జివిఎంసి కార్యదర్శి నల్లనయ్య, డిసి(ఆర్) పణిరామ్, కార్య నిర్వహక ఇంజనీరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్): బీసీ సంక్షేమ కమిటీ తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన బీసీ అధ్యయన కమిటీ చైర్మన్ సభ్యులు శ్రీవారి ని ప్రోటోకాల్ సమయంలో తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి ఆలయ సంప్రదాయం ప్రకారం దర్శనం అనంతరం వేదమంత్రాల తో ఆశీర్వదించి , స్వామి వారి శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు.

బీసీల అభివృద్ధికోసం సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మెన్ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎమ్మెల్యే వెంకటేష్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం తిరుపతి లో శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్ , సభ్యులు, అధికారులతో వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ అండ్ సెక్యూరిటీ రీజినల్ డైరెక్టర్ తో విశాఖ ఎంపీ ఏంవీవీ భేటీ



గోపాలపట్నం (విజయభాను న్యూస్): విశాఖపట్నం విమానాశ్రయంలో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ అండ్ సెక్యూరిటీ రీజినల్ డైరెక్టర్ అనిల్ కుమార్ జీని బుధవారం మర్యాదపూర్వకముగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, విశాఖ ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్,తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, ఎంవివి సత్యనారాయణ కలిశారు.ఈ సందర్భ ముగా విశాఖ విమానాశ్రయము నుండి దేశీయ మరియు అంతర్జాతీయ కార్గో సౌకర్యాన్ని మెరుగుపరచాలని అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన అనిల్ కుమార్జీ సబ్బందిత అధికారులతో మాట్లాడి అంతర్జాతీయ కార్గో సౌకర్య అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతన మెస్ ప్రారంభం

## -250 మంది విద్యార్థులకు కూర్చునే విధంగా విశాలమైన డైనింగ్ హాల్



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన భోజన శాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్తనారాయణ రెడ్డితో కలసి బుధవారం ప్రారంభించారు. శివాజిపాలెంలో నూతనంగా నిర్మించిన ఆరెంజ్ హాస్టల్‌కి అనుసంధానంగా దాదాపు 40 లక్షల వ్యయంతో మెస్‌ను అభివృద్ధి చేసారు. ఒకే పర్యాయం 250 మంది విద్యార్థులు కూర్చుని భోజనం చేసే విధంగా కేవలం 20 రోజుల వ్యవధిలోనే దీనిని ఏర్పాటు చేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్ బెంచీలు, నూతనంగా కిచెన్‌ను నిర్మించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం



హైదరాబాద్ , (విజయభాను న్యూస్) : వితెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ను బస్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్లో అక్టోబరు 4న ఉ10:11 గం.కు పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ – చే అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం జరిగినది. ముఖ్య అతిథులుగా బేతి సుభాష్ రెడ్డి – శాసనసభ్యులు, బండారి లక్ష్మా రెడ్డి – బి.ఆర్.ఎస్. లీడర్, జక్కా వెంకట రెడ్డి – మేయర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, రజితా పరమేశ్వర్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ 10వ వార్డు కార్పొరేటర్, మొదటి కొనుగోలుదారు: యర్రం విజయ్ కుమార్ – వాసవి గ్రూప్ సి.ఎం.డి. ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ సి.ఎం.ఆర్. లాంటి పెద్ద గ్రూపు మన ఉప్పల్లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్. అధినేత ఫౌండర్ & చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్ర సౌరభం ఉప్పల్లో లభిస్తుందని ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. ప్రతివారికి అతి తక్కువ ధరలలో అన్ని రకాల వస్త్రాలు సిఎంఆర్లో లభిస్తున్నాయన్నారు. అనంతరం. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ

## సందడి చేసిన కృతిశెట్టి

మాట్లాడుతూ తన 25వ షోరూమును ఉప్పల్లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు, సి.ఎం.ఆర్. అంటే "ది వన్ స్టాప్ షాప్" అంటే ఫ్యామిలీలో అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల స్టైల్స్, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో లభించే విధంగా లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు.

సినీతార కృతిశెట్టి సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్ని ఫ్లోర్లు అంతా కలియతిరుగుతూ తనదైన శైలిలో ప్రజలను వినియోగదారులను, అభిమానులను, ఆకట్టుకునే విధంగా హావభావాలతో సందడి చేశారు.





# జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :- నగర సుందరీకరణలో భాగంగా కూడళ్ళ అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా కూడళ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జగదంబ కూడలితోపాటు క్లాక్ టవర్ నిర్మాణానికి స్మార్ట్ సిటీ నిధులతో 2.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ నగర అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. నగరంలో రద్దీ దృశ్య జంక్షన్ల అభివృద్ధితోపాటు రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టామన్నారు. తదుపరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పాటు కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టి ఆ దిశగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని త్వరలోనే విశాఖ పరిపాలన రాజధాని అవుతున్న దృశ్య అందుకు తగిన విధంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బస్ భె, కూడళ్ళ అభివృద్ధి, రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, జోనల్ కమిషనర్ శివప్రసాద్, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజనీరు, ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 * Phone : 2564353, Fax : 0891-2569004 * e-mail: vijayabhanudaily@gmail.com